ప్రజాశక్తి

గురువారం 1 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లన్నీటిలోనూ కృష్ణాజిల్లాకు నిరాశే ఎదురైంది. కృష్ణాజిల్లా పురోభివృద్ధికి అవసరమైన కీలక ప్రాజెక్టులకు నిధులు విడుదల కాలేదు. మరోపక్క గన్నవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం, నాగాయలంక మండలంలో మిస్పైల్ లాంచింగ్ సెంటర్, నిమ్మకూరులో బెల్ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. తాజాగా సార్వత్రిక ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ప్రవేశపెడుతున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణానికి, కృష్ణాజిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రం కేటాయిస్తుందనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం అనుసంధానంగా కోస్తా లింకు రైలు మార్గం ప్రతిపాదనలు సుదీర్ఘకాలంగా ఆచరణకు నోచుకోవడం లేదు. కాకినాడ-కోటిపల్లి, అమలాపురం, రాజోలు నరసాపురం మీదుగా మచిలీపట్నం-రేపల్లె, నిజాంపట్నం-బాపట్ల వరకు లింకు మార్గం ఏర్పాటు చేయాల్సి ఉంది. 164 కిలోమీటర్ల దూరానికి రూ.3,484.54 కోట్లు వ్యయం అవుతుందని దశాబ్దాల క్రితమే నివేదికలు సిద్ధం చేశారు. కొద్ది రోజుల క్రితం ఈ ప్రాజెక్టు (మిగతా 6లో)

కృష్ణాలో ముందుకు సాగని ప్రాజెక్టులు

పారిశ్రామికవాడలు వెలవెల

అభివృద్ధి, ఉపాధిపై ప్రభావం

ఆరేళ్లు అయ్యింది... నష్టపరిహారం ఇవ్వండి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ ముందు మిర్చి రైతుల నిరసన

వార్త 7లో

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

జిఒ 117 రద్దు చేస్తేనే మేలు

- ఐదేళ్ల తరువాత డిఎస్‌సి నోటిఫికేషన్
- ఉమ్మడి కృష్ణాజిల్లా నిరుద్యోగుల్లో నిరాశ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, అవనిగడ్డ

త్వరలో ఎన్నికలు జరుగనున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఆశలు చిగురింపచేసింది. ఎప్పటి నుండే ఎదరుచూస్తున్న నిరుద్యోగ టీచర్లకు మెగా డిఎస్సీ నిర్వహించేందుకు కేబినెట్ నిర్ణయించింది. దీనితో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐదు సంవత్సరాల తరువాత టీచర్ల పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ రానుంది. సుమారు 6,100 టీచర్ పోస్టుల భర్తీకి ఈ డిఎస్సీ నిర్వహించనున్నారు. ఇప్పటికే నిరుద్యోగులు డిఎస్సీ నిర్వహణకు సంబంధించి వివిధ రకాలుగా ఆందోళనలు నిర్వహించారు. ఎట్టకేలకు డియస్సీ ప్రకటించడంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ జిల్లాల వారీగా ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని కోరుతున్నారు.

సిద్ధమవుతున్న నిరుద్యోగులు....

రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే డిఎస్సీ ప్రకటిస్తామని గత ఆరు నెలల నుండి చెబుతూ వచ్చింది. దీనితో నిరుద్యోగ అభ్యర్థులు గత ఆరు నెలల నుండి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తే ఎప్పటి నుండో కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతున్నారు. డిఎస్సీకి శిక్షణకు సంబంధించి విజయవాడతో పాటు కృష్ణాజిల్లాలోని అవనిగడ్డకు మంచి పేరుంది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో నిరుద్యోగ అభ్యర్థులు ఇక్కడకు వచ్చి శిక్షణ తీసుకుంటారు. నోటిఫికేషన్ రాక ముందు నుండే పెద్ద సంఖ్యలో అభ్యర్థులు శిక్షణ కోసం ఇక్కడకు వచ్చారు. అయితే ఇపుడు నోటిఫికేషన్ ప్రకటించడంతో ఇప్పటికే ఆయా కోచింగ్ సంస్థలు శిక్షణ కోసం వివిధ బ్యాచ్‌లను ప్రకటించారు. దీనితో వేలాది మంది విద్యార్థులు జిల్లాకు వచ్చి శిక్షణ తీసుకోనున్నారు. ఆయా కోచింగ్ సంస్థల నిర్వాహకులు నిపుణులైన శిక్షకులను ఎంపికచేసి సిద్ధంగా ఉంచామని మంచి శిక్షణ ఇచ్చి ఖచ్చితంగా ఉద్యోగావకాశం పొందే విధంగా శిక్షణ ఇవ్వనున్నామని (మిగతా 6లో)

కృష్ణాజిల్లా ఎస్‌పిగా నయీం అస్మి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా నూతన ఎస్‌పిగా అద్నాన్ నయీం అస్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్‌పిగా పని చేసిన పి.జాషువా చిత్తూరు జిల్లాకు బదిలీ కాగా ఎసిబి ఎస్‌పిగా వ్యవహరిస్తున్న అద్నాన్ నయీం అస్మి కృష్ణాజిల్లా ఎస్‌పిగా బదిలీ అయ్యారు. తొలుత పోలీస్ గౌరవ వందనంతో నయీం అస్మికి పోలీసులు స్వాగతం పలికారు. మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానన్నారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరో రెండు మూడు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

ఐదో జాబితాలో ఇద్దరికి చోటు

వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా రమేష్‌బాబు, అవనిగడ్డ నియోజకవర్గానికి చంద్రశేఖరరావు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రమేష్‌బాబు

చంద్రశేఖరరావు

సార్వత్రిక ఎన్నికల పోరుకు వైసిపి అభ్యర్థులను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు దఫదఫాలుగా ఇన్‌ఛార్జిలను ప్రకటిస్తోంది. తాజాగా బుధవారం విడుదల చేసిన ఐదో జాబితాలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబును, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సింహాద్రి చంద్రశేఖరరావులను ప్రకటించింది. రమేష్‌బాబును తాజాగా మచిలీపట్నం పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రమేష్‌బాబు తొలుత ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత వైసిపిలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో వైసిపి హవాతో భారీ మెజార్టీతో గెలుపొందారు. అవనిగడ్డ అసెంబ్లీ ఇన్‌ఛార్జిగా ప్రకటించిన సింహాద్రి చంద్రశేఖరరావు కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. ఆయన తండ్రి సింహాద్రి సత్యనారాయణ అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు 1985 నుంచి 1999 వరకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి హయాంలో ఎన్‌టిఆర్ మంత్రి వర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా, చంద్రబాబు మంత్రివర్గంలో వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా పని (మిగతా 6లో)

శ్రద్ధాంజలి

53 సంవత్సరాల వివాహ జీవితంలో
సుఖ సంతోషాలలో కలిసి నడిచిన నా భర్త
కీ॥శే॥ తాతినేని శివరామబ్రహ్మం గారు
ది. 20-01-2024 శనివారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

ది.01-02-2024 గురువారం కృష్ణాజిల్లా,
పమిడిముక్కల మండలం, కపిలేశ్వరపురం గ్రామములోని
మా స్వగృహము నందు పెద్దకర్మ జరుపబడును.
కావున తెలియపర్చడమైనది.

కీ॥శే॥ తాతినేని శివరామబ్రహ్మం గారు
జననం : 14-08-1952 మరణం : 20-01-2024

భార్య : తాతినేని వాణీకుమారి
సెల్ : 9866810036, 9676707228

నేడు తిరుపతమ్మ రంగుల మహోత్సవం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రంగుల మహోత్సవాల నిమిత్తం శ్రీ తిరుపతమ్మ అమ్మవారు పరివార దేవతామూర్తుల జగ్గయ్యపేటకు తరలి వెళ్తుంటాయి. ఈ కార్యక్రమం పూర్వం నుండి ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే శ్రీ తిరుపతమ్మ అమ్మవారు పరివార దేవతా మూర్తుల గురువారం ఉదయం రంగుల మహోత్సవాలకు బయల్దేరతాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కలెక్టర్ కె రమేష్ నాయుడు ఆదేశాల మేరకు అర్చకులు వేద పండితులు, నిర్వహించిన ముహూర్తం ప్రకారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామానికి చెందిన రజకులు వారి వారి శిరస్సుపై అమ్మవారిని, స్వామివారిని, సహా దేవతామూర్తులను వుంచుకుని కోలాటాలు భజనలు కీర్తనలు, డబ్బుకులు, తీన్మార్ మేళా తాళాలతో, సన్నాయి రాగాలు, దీక్ష స్వాములు శరణు ఘోషలతో భారీ ఊరేగింపుగా ముందుకు కదులుతాయి. ఈ ఊరేగింపు ప్రధాన రహదారి మీదుగా పోలీస్ స్టేషన్ సెంటర్, సత్రం సెంటర్, లగడపాటి వారి బజార్ మీదుగా అమ్మవారి విడిది (రంగుల మండపం) వద్దకు మధ్యాహ్నానికి చేరుకుంటాయి. ఫిబ్రవరి 18న అమ్మవారు పరివార దేవతామూర్తుల జగ్గయ్యపేట నుండి పళ్ళకిలు ద్వారా బయలు దేరి చిళ కళ్ళు మీదుగా జాతీయ రహదారి గుండా వత్సవాయి మండలం భీమవరం, లింగ గూడెం గ్రామాలు మీదుగా పెనుగంచిప్రోలుకు చేరుకుం టాయి. దీంతో రంగుల మహొూత్సవాలు పూర్తి అవుతాయి. రెండు రోజుల అనంతరం శ్రీ తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ళు ప్రారంభం కానున్నాయి. అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు వారి వారి విధులు నిర్వహించేందుకు ప్రణాళికలు, ఏర్పాటు పూర్తి చేసుకున్నారు.

ప్రజా యుద్ధ నౌక గద్దర్ 76వ జయంతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ప్రజా యుద్ధ నౌక గద్దర్ 76వ జయంతి సందర్భంగా ప్రజా విప్లవకారుడు, గద్దర్‌కు ఎపిఎస్ఇబి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ బ్రాంచ్ ఆధ్వర్యంలో, మెయిన్ గేటు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ రాష్ట్ర నాయకులు బేతపూడి కాంతారావు మాట్లాడుతూ గద్దర్ చేసిన పోరాటాల గురించి స్మరించుకుంటూ, ఆయన ఒక ఉద్యమ వీరుడని, సమాజ శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అనంతరం అసోసియేషన్ ప్రచార కార్యదర్శి కొత్తపల్లి వెంకట రమణ, ప్రముఖ సామాజిక కార్యకర్త నేపా సత్యనారాయణ , సంఘ సభ్యులు జాలా విజయ్ సన్ , దత్తు, సుదర్శన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

వాగ్వాదాల నడుమ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని జగ్గయ్యపేట పురపాలక సంఘం అత్యవసర సమావేశం బుధవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 42 అంశాలతో కూడిన అజెండాతో నిర్వహించారు. ఈ సందర్భం గా టిడిపి కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, వెంకట్, పేరం సైదేశ్వర రావు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వారికి జీతాలు మున్సిపాలిటీ చెల్లిస్తున్నామని అయినప్పటికీ వారు లైట్లు, బోర్లు సక్రమంగా పనిచేయటం లేదని విషయాన్ని వారికి చెప్పిన నెలలు తరబడి మరమ్మతులు చేయడం లేదన్నారు. అధికార పార్టీ చెందిన బ్యానర్లు, జెండాలు కట్టడం ఏంటని నిలదీశారు. దీంతో చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ కార్మికులు పనిచేస్తున్నారని వారు ఆదివారం సెలవు రోజుల్లో మాత్రమే బ్యానర్లు, జండాలు కడుతున్నారని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, టిడిపి కౌన్సిలర్లు రామలక్ష్మి, వెంకట్, పేరం సైదేశ్వరరావు వాగ్వావాదానికి దిగారు. సెలవు రోజుల్లో కార్మికులు పనిచేస్తే నీకేం సంబంధం అంటూ ప్రభాకర్ ప్రతిపక్ష కౌన్సిలర్లపై వాగ్వివాదానికి దిగారు. చైర్మన్ రాఘవేంద్ర కల్పించుకుని ఇరువురికి సర్ది చెప్పారు. జగ్గయ్యపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కౌన్సిల్ ప్రయత్నం చేస్తుందని రానున్న వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకుగాను రూ.5 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, డిఇ శివ కోటేశ్వరరావు, ఎఇ హనుమంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ హపిసున్నిసా బేగం, కౌన్సిలర్లు వి.మనోహర్ పందుల రోశయ్య వెంకట్రావు కోలగాని రాము, గీతరాణి తదితరు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన హంగులతో ఏర్పాటుచేసిన మెయిన్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర రావుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భాను, నియోజక వర్గ యువ నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు ప్రారంభించారు.

కార్యాలయం ప్రారంభిస్తున్న దృశ్యం

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి - కంచికచర్ల : ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు . స్థానిక. పోలీసు స్టేషన్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో నందిగామ రూరల్ సిఐ పి.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలకు కేటాయించిన ప్రదేశంలోనే ఆటోలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. డ్రైవర్‌లు లైసెన్స్‌తో పాటు, ఆటోలకు ఇన్సూరెన్స్, రికార్డు సరిగా లేకపోతే ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హైమవతి సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చూడండి

ప్రజాశక్తి - గంపలగూడెం : రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా అధికారులు ప్రయత్నం చేయాలని గంపలగూడెం ఎంపిపి జి.శ్రీలక్ష్మి ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్‌లో ఎంపిడిఒ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సాధారణ సమావేశంలో మాట్లాడారు. అందుకు విద్యుత్ శాఖ అధికారుల సైతం అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. జిల్లా పరిషత్ సభ్యుడు కె.శామ్యూల్ మాట్లాడుతూ గ్రామాల్లో చేతిపంపులు చెడిపోయిన నేపథ్యంలో విడి సామాన్లు లేవని రిపేర్లు ఆగుతున్నాయని, సదరు సామాన్లను మండల పరిషత్ నిడుదల నుండి కొనుగోలు చేయాలని కోరారు. స్పందించిన ఎంపీడీవో టీవీఎస్ నాగేశ్వరరావు మండల పరిషత్ నిధుల నుండి కొనుగోలు చేసి రిపేర్లు చేయిస్తామని తెలిపారు. రాజవరం పిఎసిఎస్ అధ్యక్షులు చెన్నుపాటి శేషగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు విరివిగా వెళుతున్నట్లు తెలిపారు. కనీసం చదువుతున్న పాఠశాలల్లో టీసీలు కూడా లేకుండా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను చేర్చుకోవడం సరైనది కాదని అన్నారు.

పశ్చిమ సీటు మైనార్టీలకు కేటాయించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం సీటు తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తులో భాగంగా ముస్లిం మైనార్టీలకే కేటాయించాలని ముస్లిం మైనార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు. బుధవారం వన్‌టౌన్ పంజా సెంటర్లో టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు సలీం, తాజుద్దీన్ ఆధ్వర్యంలో పశ్చిమ సీటు ముస్లిం మైనార్టీలకు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. అనంతరం ముస్లిం నాయకులు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం సీటు పొత్తులో భాగంగా ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ముస్లింలకు దుల్హన పథకం కింద రూ. 50 వేలు ఉన్నది లక్ష ఇప్పిస్తానని వాగ్దానం చేశారని, సిఎం పదవి చేపట్టిన తర్వాత ముస్లింలను అన్యాయం చేశారని వారు తెలిపారు.

వెండి తాపడానికి విరాళం

పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి గోశాలలోని గోవుల సంరక్షణార్థం గ్రామానికి చెందిన కంచేటి నాగేశ్వరరావు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. వారి తాతయ్య నాయనమ్మ కంచేటి గోపయ్య రామకోటమ్మ జ్ఞాపకార్థం ఆలయ కార్య నిర్వహణ అధికారి డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు సూచనలు మేరకు ఈ విరాళం అందజేశారు. అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం నిర్మాణం కోసం ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావుకు అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రంగుల మహోత్సవానికి సహకరించాలి

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక గోపయ్య సమేత తిరుపతమ్మ ఆలయ దేవతామూర్తుల రంగుల మహోత్సవానికి అందరూ సహకరించాలని జగ్గయ్యపేట పట్టణ సిఐ జయరామ్‌కు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ మహోత్సవంలో అమ్మవారి ఊరేగింపును కొన్ని రాజకీయ పార్టీలు వేదికగా చేసుకొని యాత్రికుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించినట్లు తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా తలెత్తుతున్నాయని, ఈ ఎన్నికల సంవత్సరంలో ఇలాంటివి జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఈ మహోత్సవాన్ని జరుపుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపాగ ప్రపుల్ల శ్రీకాంత్, విజయవాడ పార్లమెంట్ ఒబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కల్లూరి శ్రీవాణి, జగ్గయ్యపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి కరుణ్ చంద్ భక్తులు పాల్గొన్నారు.

నందిగామలో వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం, మెయిన్ రోడ్ గాంధీ సెంటర్లో, నందిగామ పట్టణ సిఐ హనీష్, ఎస్ఐ పండు దొర, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ బుధవారం వాహనాలు తనిఖీ చశారు. ద్విచక్ర వాహనాలు లైసెన్స్ లేని వారిని, వాహనాన్ని అతివేగంతో నడిపే వాళ్ళని, సరైన ఇన్సూరెన్స్, పొల్యూషన్స్ అండ్ వెహికల్ రిజిస్ట్రేషన్,లేని వాళ్ళని, నెంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపే వాళ్ళని ఆపి సిఐ హనీష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోసారి రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు సరైన, రిజిస్ట్రేషన్ లేకుండా అతివేగంతో నడపకుండా, వాహనదారులకు సరైనమార్గంలో వెళ్లాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని కాగితాలు దగ్గర ఉంచుకొని వాహనాన్ని నడపాలని సూచనలు చేశారు.

వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వసంత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తిరుమలగిరి గ్రామంలో శ్రీవేంకటేశ్వర స్వామిని మైలవరం ఎంఎల్ఎ వసంత వెంకటకృష్ణ ప్రసాద్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాద్, ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు.

వికలాంగులకు జాబ్‌మేళా

ప్రజాశక్తి - విజయవాడ : విభిన్న ప్రతిభావంతులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది అని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు తెలిపారు. బుధవారం నాడు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ సంయుక్త అధ్వర్యంలో యూత్ ఫర్ జాబ్స్ వారి నేతత్వంలో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయ ఆవరణలో విభిన్న ప్రతిభావంతుల మినీ జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్‌బాబు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో అనేక ప్రాంతాల్లో జాబ్‌మేళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి జాబ్‌మేళాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకొని వచ్చిన అవకాశంతో మరింత రాణించాలన్నారు.

‘భూమిని దళితులకే కేటాయించాలి’

ప్రజాశక్తి - వత్సవాయి : జగ్గయ్యపేట మండల పరిధిలో భీమవరం గట్టు దగ్గర టోల్‌ప్లాజా సమీపంలో, దళితులకు సాగు చేసుకుంటున్న భూమి ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కేటాయించిందని దళిత సంఘాల నాయకుడు కరిసే మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ పొలాలను పెద్దలు అన్యక్రాంతం చేయడంతో, సంబంధిత దళితులు పలు ఆందోళనలు చేయటంతో పాటు చట్టాన్ని కూడా ఆశ్రయించారన్నారు. అయితే ప్రస్తుతం ఈ దళిత భూముల్ని ప్రభుత్వం ఇళ్ల స్థలాలుగా కేటాయించే ప్రయత్నాలుగా చేస్తుందన్నారు. ఈ ప్రయత్నంలో భీమవరం, చిల్లకల్లు, తొర్రగుంటపాలెం, గౌరవరం, పోచంపల్లి, ఈ ప్రాంత దళితులు కూలీలుగా వృత్తిని నమ్ముకొని కౌలు రైతులుగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు.

సంక్షేమానికి సారథులు వాలంటీర్లే

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రంలోని వాలంటీర్ వ్యవస్థ వైపు దేశం మొత్తం చూడటం గర్వంగా ఉందని యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని తొర్రగుంటపాలెం సచివాలయ వాలంటీర్లతో జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తొర్రగుంటపాలెంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వాలంటీర్స్‌కు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

‘ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సుబ్బారావు’

ప్రజాశక్తి - వీరులపాడు : జయంతి గ్రామంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా బాధ్యతలు నిర్వహించిన సుబ్బారావును బుధవారం పలువురు సన్మానించారు. సుబ్బారావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఎంపీపీ కోటేరు లక్ష్మి ఆయనను సత్కరించి మాట్లాడారు. సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వత్తిలో కొనసాగి ఎంతోమంది విద్యార్థులకు వారి భావి భవిష్యత్తుకు బాటలు వేసిన సుబ్బారావు అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సంఘం అధ్యక్షుడు వెంకటరత్నం, మండల విద్యాశాఖాధికారులు కెనడి పాల్, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సత్యనారాయణ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు, జంగా కోటిరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యుటిఎఫ్ వీరులపాడు మండల శాఖ పక్షాన సుబ్బారావును సన్మానించారు. యుటిఎఫ్ మండల శాఖ కార్యదర్శి హరిప్రసాద్ ప్రభాకర్ తదితర ఉపాధ్యాయులున్నారు.

పెండ్యాలలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో బుధవారం ‘గడపగడపకు - మన ప్రభుత్వం’ కార్యక్రమంలో నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి షేక్ మలక్ బషీర్, ఎం ఎఫ్, మాజీ సర్పంచ్ ఖాజా బాషా పాల్గొన్నారు

చిల్లకల్లు జట్టు విజయభేరి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా మండలంలోని చిల్లకల్లు సచివాలయం1 జట్టు గెలుపొందింది. ఈ మేరకు బహుమతిని రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను టీం సభ్యులకు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని 12వ సచివాలయం 26వ వార్డు ఇందిరకాలనీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్‌బాబు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉదయభాను మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలను నమ్మించి వంఛన పాలన సాగిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు.

సాయం అందిస్తున్న బండి రామకృష్ణ

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం గరాలదిబ్బ గ్రామానికి చెందిన అంగ్రాజు ఏసుబాబు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలు చేయి కోల్పోయి మంచానికి పరిమితమవ్వడంతో బుధవారం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ భాదితుడ్ని పరామర్శించి 10వేల రూపాయలు నగదు నిత్యవసరాలు అందించారు. అలాగే తిరుమలశెట్టి నాగ మల్లేశ్వరరావు,దుర్గారావు సోదరులకు ఇంటినిర్మాణం కొరకు బండి రామకష్ణ 20 వేల రూపా యల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘ నాయకులు మోకారవి, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్,వేముల చక్రి బొడ్డు శివాజీ, తిరుమల శెట్టి ప్రసాద్, ఒడుగు పవన్, శాయన శివ, సుదర్శన్, మణిబాబు గరాలదిబ్బ గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాగరమాత ఉత్సవాలకు విరాళం

మచిలీపట్నంలోని శారదానగర్ లో జరుగుతున్న సాగరమాత ఉత్సవాల కు జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకష్ణ మంగళవారం రాత్రి ఉత్సవ కమిటీ సభ్యులకు డివిజన్ ఇంచార్జ్ దళిత నాయకులు ఉడుముల బుజ్జి ఆధ్వర్యంలో 50 వేలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సాగరమాత ఉత్సవాల్లో పాల్గొన్న బండి రామకష్ణ ను దైవజ్ఞులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో బండి రామకష్ణ పాల్గొని ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు వడ్డన చేశారు.

ఓటుపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్లోని ఎన్నికల విభాగం మచిలీపట్నం కలెక్టరేట్ ఆవరణలో నమూనా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా యువ ఓటర్లు తొలిసారి ఓటు వేసే వారికి ఓటు హక్కు వినియోగించుకోవడం, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన సౌకర్యాలు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు పరిశీలించుకోవడం తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని నమూనా పోలింగ్ కేంద్రాన్ని స్థానిక విజయానంద కళాశాల విద్యార్థులు సందర్శించారు. నమూనా పోలింగ్ కేంద్రంలోని సిబ్బంది విద్యార్థులకు ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పించారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - నందిగామ : రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని నందిగామ ఆర్‌టిఒ యం.పద్మావతి పేర్కొన్నారు. జాతీయ రహదారి రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం నందిగామ పిఎస్‌సి బోస్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పొందుతున్న హెవి మోటార్ వెహికల్ డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి మాట్లాడుతూ వాహనాలు అతి వేగంగా నడపడం, ప్రమాదకరంగా వాహనాలను ఓవర్టేక్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవని తెలిపారు. నందిగామ మోటార్ వాహన తనిఖీ అధికారి ఎంవిఎంవి ఎన్.రాజు మాట్లాడుతూ వాహనం ఓవర్ టేక్ చేసేటప్పుడు కుడివైపు మాత్రమే చేయాలని, రాంగ్ డైరక్షన్‌లో ప్రయాణం చేయకూడదన్నారు. పరిపాలన అధికారి బిఎస్ కె.ప్రభాకర లింగం, పిఎస్‌సి బోస్ డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ షేక్ సుబాని, స్కూల్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి ప్రకటించాలని విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న డీఎస్సీ పోస్టుల ప్రకటనపై అవనిగడ్డలో డీఎస్సీ అభ్యర్థులు నిరసన ప్రదర్శన చేశారు. బుధవారం సాయంత్రం రాజీవ్ సెంటర్లో డీఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ప్రకటించిన మినీ డీఎస్సీ తమకు వద్దని, మెగా డీఎస్సీ కావాలంటూ నినాదాలు చేశారు. వీరికి టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొని ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలని, ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న డీఎస్సీ నిరుద్యోగులు ఆశలపై నీళ్లు చల్లే మినీ డీఎస్సీని రద్దుచేసి మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించి అసెంబ్లీ గేటు కూడా తాగకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని సెర్ప్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం స్పందించి డిమాండ్స్ పరిష్కారం చేసే వరకు సమ్మె విరమించేది లేదని సెర్ప్ ఉద్యోగులు వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ కన్వీనర్ సి హెచ్ తిరుప తయ్య స్పష్టం చేశారు. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు కలక్టరేట్ ధర్నా చౌక్ లో జిల్లా సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న నిరవదిక సమ్మె బుధవారం 8వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఉద్యోగులు మోకాళ్ళపై నిల్చుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ లైన పే స్కేల్ మరియు రెగ్యులరైజేషన్ పై గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం దష్టికి తీసుకు వస్తున్నప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. సెర్ఫ్ సంస్థను ప్రభుత్వ సంస్థగా గుర్తించి ఉద్యోగులందరికి కేడర్ ఫిక్స్ చేస్తూ పే స్కేల్ అమలు చేసి సర్వీస్ ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు అమలు చేస్తున్న గ్రాట్యుటి 16 లక్షలు మరియు హెచ్ఆర్‌ఏ, జిఓ ఉద్యోగులకు అమలు చేయాలన్నారు.ఈ సమ్మెలో జిల్లా జేఏసీ నాయకులు కార్యదర్శి సి హెచ్ వి వి బాపనయ్య. వై. రాజా గోవింద్ , డి. శ్రీనివాస్, యం. నాగమల్లేశ్వరి, ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక నేతృత్వంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు కృషి జరుగుతుందని జడ్పిసిఓ గంజి శ్రీనివాస్ తెలిపారు. సాధారణ తనిఖీ నిమిత్తం అవనిగడ్డ మండల పరిషత్ కు బుధవారం విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అవనిగడ్డ మండల పరిషత్ పని విధానం పట్ల ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల పరిషత్ ద్వారా అభివద్ధి పనులకు 16 లక్షల రూపాయలు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ద్వారా సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరుగుతోందని అదేవిధంగా కార్యక్రమాన్ని కూడా ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిఓను ఎంపీడీవో ఎం మరియాదేవి, మండల పరిషత్ ఏవో అతావుల్లా సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతిదేవి పాల్గొన్నారు.

ఎఎన్ఆర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి -గుడివాడ : ఏ.ఎన్.ఆర్ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ఏ.ఎన్.ఆర్ కళాశాలలో ఈ నెల30వ తేదీన విద్యార్థులపై నాన్-టీచింగ్ స్టాఫ్ జులుం చేస్తున్నారని తెలుసుకుని వెంటనే స్పందించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)నాయకులు బుధవారం కళాశాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి మందగళ్ళ సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కట్టిన ఫీజు రసీదుపై వివరణ అడిగిన విద్యార్థులపై బూతులు తిడుతూ కొట్టేందుకు వచ్చిన నాన్ టీచింగ్ స్టాఫ్ రామకష్ణపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న ఏ.ఎన్.ఆర్.కళాశాల ప్రైవేట్ పరం అయినప్పటి నుండి కార్పొరేట్ కాలేజ్‌ను తలపించేలా యాజమాన్యం విద్యార్థుల నుండి వేల రూపాయలు వసూలు చేస్తూ రసీదు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. యూనివర్సిటీ ఫీజులు అని చెప్తూ పలు రకాల రసీదులు ఇస్తున్నారని, ప్రశ్నించిన విద్యార్థులను తిడుతూ, కొట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కళాశాల యాజమాన్యం చేస్తున్న తప్పులను సరిదిద్దుకోకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, సాదిక్, యోగేశ్వరరావు, కళాశాల విద్యార్థులు ఎం.కళ్యాణ్‌బాబు, ఎం.సూర్య, సుజిత్‌బాబు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మండలంలోని వడ్లమ న్నాడు గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. గ్రామ సెంటర్లో రాముకు ఘన స్వాగతం పలికిన టిడిపి జనసేన పార్టీల నాయకులు స్వర్గీయ వంగవీటి మోహనరంగా, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి ఇంటింటికి టిడిపి కార్యక్రమం ప్రారంభించిన రాము ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, టిడిపి నాయకులు జంగం మోహన్‌రావు, పెన్నేరు రమేష్ ,బెల్లంకొండ ఏడుకొండలు , తోట రమేష్ ,నరేంద్ర పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివద్ధి జరిగిందే తప్ప వైసీపీ ప్రభుత్వంలో ఒరగబెట్టిందేమీ లేదని టీడీపీ పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్ ఆరోపించారు. ఉయ్యూరు నగరపంచాయతీ 5వ వార్డులో బుధవారం పర్యటించి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగావైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, చదువుకున్న యువత ఇతర రాష్ట్రాలకు వలసపోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జంపాన గుర్నాధరావు, వార్డు కౌన్సిలర్ పరిమి సలోమి సంతోషి, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, పార్టీ నాయకులు జగరోతు నాగరాజు, కుటుంబరావు, రంగారావు, వెంకటేశ్వరరావు, ఏసుపాదం, చంటి, ఈడే అంజిబాబు పాల్గొన్నారు. అలాగే పెదఓగిరాలలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పోతిరెడ్డి ఆధ్వర్యలో బాబూ షశ్యూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి తెలుగుదేశం, జనేసేన ఆధ్వర్యంలో ఏర్పడే ప్రభుత్వం అమలుచేసే అభివద్ధి, సంక్షేమ పథాకాలు వివరించారు. సుబాని పాల్గొన్నారు.

ఉయ్యూరు మండలంలో కరపత్రాలు అందిస్తున్న బోడే ప్రసాద్

ఆటో ఢీకొని బాలుడు మృతి

ప్రమాదానికి కారమణమైన ఆటో

ప్రవజాశక్తి - గుడివాడరూరల్ : గుడివాడ మండలం మోటూరు గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. తండ్రి ఆటో కింద పడి నాలుగేళ్ల బాలుడు రిషిక్ (4) మృతి చెందాడు. ఆటో నడుపుతూ జీవనం సాగించే వరిగంజి మురళీకృష్ణ ఇంటి వద్ద ఆటో పార్క్ చేస్తున్న క్రమంలో రివర్స్ చేస్తుండగా ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడు రిషిక్ ప్రమాదవశాత్తు ఆటో వెనుక టైర్ కింద పడి తీవ్ర గాయాలపాలైయ్యాడు. బాలుడిని గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే రిషిక్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడి మరణవార్త విన్న కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోగా మోటూరు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : మోటార్ సైకిల్‌ను లారీ ఢీకొన్న ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన కంకిపాడు మండల పరిధిలోని ఉప్పులూరులో బుధవారం జరిగింది. వివరాల ప్రకారం మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన ఆరేపల్లి గురు ప్రసాద్ (21) పునాదిపాడులోని ఓ పేపర్ కంపెనీలో పని మాట్లాడుకొని మోటార్ సైకిల్‌పై బయలుదేరి వస్తుండగా ఉప్పులూరు గ్రామం దాటిన తర్వాత వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.13.95 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : సరైన పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న నగదును హనుమాన్ జంక్షన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాపులపాడు మండలం బొమ్ములూరు టోల్ గేట్ వద్ద సీఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎస్సై జనార్ధన్ సిబ్బందితో కలిసి బుధవారం వాహనతనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో కారులో తరలిస్తున్న నగదును గుర్తించారు.రాజమండ్రికి చెందిన రాయుడు వెంకన్న బాబు అనే వ్యక్తి ఏలూరు నుంచి విజయవాడకు కారులో రూ.13.95000 లక్షల నగదుని తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని పోలీస్టేషన్కు తరలించారు.ఎలాంటి ఆధారాలు తమకు చూపకపోవడంతో, నగదు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహమూర్తి తెలిపారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఈవీఎం గోడౌన్ తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించి ఈవీఎం గోడౌన్ సీళు తనిఖీ చేశారు, సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. సెక్యూరిటీ పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ల్యాండ్ స్కేప్ డెవలప్మెంట్ లో భాగంగా మెరక పనులు పరిశీలించారు. సందర్శకులకు అవసరమైన టాయిలెట్స్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి మెండు సురేష్, సిబ్బంది శ్యామ్ కలెక్టర్ వెంట ఉన్నారు.

నేడు విద్యుత్ నిలిపివేయు ప్రాంతాలు

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి. విద్యుత్తు లైన్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 1వ తేదీ గురువారం ఉదయం 8.00 గం.ల నుండి 10.00 గంటల వరకు కోట నాగేశ్వరరావు వీధి, గణేష్ వీధి, 18 పోర్షన్ల ఏరియా, నాగసాయిబాబా టెంపుల్ ఏరియా, గంగరాజు క్వారీ, ఆకుల సాంబయ్య వీధి తదితర ప్రదేశాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వివాదస్పదమైన ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం (ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) 2022 రద్దు చేయాలని తెలుగుదేశం నాయకులు ఎంఎస్.బేగ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ ఈ చట్టంలో అనేక లోపాలు వున్నాయని విమర్శించారు. భూమి హక్కులను నిర్ధారించే అధికారాన్ని ఎటువంటి న్యాయ పరిజ్ఞానం లేనటువంటి రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ భూహక్కు ప్రాధికార సంస్థ ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ ఏడు నోటిఫికేషన్ ప్రకారం రాష్ట్రంలోని ప్రజలందరూ తమ చిరాస్తులు అన్నిటిని తప్పనిసరిగా టైటిలింగ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వద్ద నమోదు చేయించుకోవడమే కాక ఆస్తి వివరాలతో పాటు ఆస్తిపై ఉన్న వివాదాలను కూడా నమోదు చేయించుకోవాల్సివుంటుదని, అంటే వివాదాలలో లేని ఆస్తుల విషయంలో కూడా వివాదాలను కొని తెచ్చుకోవటమే అవుతుందన్నారు.

కల్యాణ మండపానికి స్థలం కేటాయింపు హర్షణీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలో కాపు కళ్యాణ మండపంనకు స్థలం కేటాయింపుపై పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు సహకరించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తదితరులకు పశ్చిమ నియోజకవర్గంలోని కాపు సామాజికవర్గ కార్పొరేటర్లు కతజ్ఞతలు తెలిపారు. బుధవారం కొత్తపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పొరేటర్లు మహదేవు అప్పాజీరావు, యలకల చలపతిరావు, మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య , అత్తలూరి ఆదిలక్ష్మి మాట్లాడుతూ కాపు కళ్యాణమండపం కోసం పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పెట్టిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదిస్తూ 480 గజాల స్థలాన్ని కేటాయించడం అభినందనీయమన్నారు. 42వ డివిజన్లోని వైయస్సార్ పార్క్ సమీపంలో కాపు కళ్యాణమండపం కోసం కేటాయించడానికి కషిచేసిన శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని నాని, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి షేక్ ఆసిఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ,అవుతు శైలజ రెడ్డి, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, సహకరించిన కార్పొరేటర్లకు వారు అభినందనలు తెలియజేశారు. సమావేశంలో కాపు సంఘం నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్, ఎస్వీఆర్ రంగారావు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు మైలవరపు దుర్గారావు, నవ్యాంధ్ర కాపు సంఘం వ్యవస్థాపకులు కోన హేమసుందర్ రావు, కాపు నాయకులు తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

కొండప్రాంతంలో మౌలిక సదుపాయాలకు కృషి

శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రత్నకుమారి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 44వ డివిజన్‌లోని కొండ ప్రాంతాల్లో రోడ్లు, మెట్లు, డ్రైన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశం కషి చేస్తున్నట్లు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. బుధవారం డివిజన్లోని మణమ్మబడ్డి కొట్టు కొండపైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో మెట్లు డ్రైన్ల నిర్మాణానికి ఆమె శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ తాను కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి డివిజన్ అభివద్ధి కోసం శాయశక్తుల కషి చేస్తున్నట్లు చెప్పారు. పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో డివిజన్ ను అన్ని విధాలుగా అభివద్ధి చేస్తున్నట్లు ఆమె వివరించారు. వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంను శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్ని విధాలుగా చక్కగా అభివద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే వెలంపల్లి మార్గదర్శకత్వంలో డివిజన్ అభివద్ధికి తాము నిరంతరం కషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాంట్రాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతికి అభినందన



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడికి పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడం అభినందనీయమని సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో అభినందించారు. వెంకయ్యకు కేంద్రం పద్మవిభూషణ్ ఇవ్వడం తెలుగు వారం దరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ఏలూరి అన్నారు. తెలుగు రాజకీయాల తో పాటు, దేశ రాజకీయాలకు విలువ నేర్పిన యోధుడు వెంకయ్య నాయుడు అంటూ ఆయన కితాబిచ్చారు. దేశ రాజకీయాల్లో వెంకయ్యనాయుడి వంటి విలక్షణ నాయకులు కొందరు మాత్రమే ఉంటారని, నిరంతరం ఆయన తెలుగు భాష అభివద్ధి కోసం, తెలుగుజాతి కోసం పనిచేశారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కీర్తించారు. ఈ సందర్భంగా ఫార్మా రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణల గురించి ఏలూరి, వెంకయ్యకు వివరించారు. కొత్తగా ఫార్మా రంగం ఎలాంటి అడుగులు వేస్తోంది రీసెర్చ్ రంగంలో వస్తున్న మార్పుల గురించి ఏలూరి, వెంకయ్యనాయుడికి వివరించారు.

రూ.20 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 45వ డివిజన్ పరిధిలో ఉన్న కొండబడి స్కూల్ ఎదురు కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీలావణ్య బుధవారం శంకుస్థాపన చేశారు. గత వర్షాలకు రిటైనింగ్ వాల్ జారిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య ఈ విషయాన్ని పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు దష్టికి తీసుకు వెళ్లగా ఆయన వెంటనే స్పందించి అధికారులను ఆదేశించగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సహకారంతో 19 లక్షల 40 వేల రూపాయల ఖర్చుతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయుటకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు కష్ణ ,దుర్బేసుల హుస్సేన్, ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్తా శ్రీనివాస్(వాసు),సచివాలయం కన్వీనర్లు దావాల బుజ్జీ,ముత్యాల రాంబాబు, బైపినేని కోటేశ్వరరావు,సిహెచ్. లక్ష్మణ, రవ్వా కోటేశ్వరి, సచివాలయం సెక్రటరీ బుచ్చిబాబు, కాంట్రాక్టర్ కె.బాలకష్ణ పాల్గొన్నారు.

దుస్తులు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
శ్రీ దుర్గామల్లేశ్వరస్వార స్వామి దేవస్థానం ఉప సంస్థ అయిన సివి రెడ్డి చారిటీస్ వ్యవస్థాపకులు వెంకట రెడ్డి సేవలు నిరుపమానమని దుర్గగుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఉప సంస్థ అయిన సివి రెడ్డి చారిటీస్ వ్యవస్థాపకులు కీ.శే. ధార్మికరత్న చుండూరు వెంకటరెడ్డి 43వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ బుధవారం వన్‌టౌన్ పాడి వీధిలోని సివి రెడ్డి చారిటీస్ ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహక ఇంజనీర్ కె.వి.ఎస్. కోటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, కేసరి నాగమణి, సహాయ కార్యనిర్వాహనాధికారులు పాల్గొన్నారు. అనంతరం చుండూరు వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వేద పండితులు, విదార్థులు వేదస్వస్తి పలికారు. ఈ సందర్భంగా కర్నాటి రాంబాబు మాట్లాడుతూ "దేవస్థానంనకు ఉపసంస్థ అయిన సివి రెడ్డి చారిటీస్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు, ధార్మికరత్న చుండూరు వెంకటరెడ్డి ఎంతో సేవలు అందించారన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ 20 మంది వేద విద్యార్థులకు మరియు 90 మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్పులు మరియు అమ్మవారి ప్రసాదం అందజేశారు. అనంతరం 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తదుపరి దాదాపు 500 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

సత్యాలపాడు పిఎసిఎస్ మాజీ సిఇఒ మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం : సత్యాలపాడు ప్రాథమిక సహకార కేంద్రం సిఇఒగా విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన ఇనుగంటి వెంకటేశ్వరరావు (72) బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె. కాగా, మృతుడు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, బుధవారం తెల్లవారుజామున స్వగ్రామమైన పెద్ద కొమెరలో తుది శ్వాస విడిచారు. టిడిపి, వైసిపి, ఉద్యోగులు, పలువురు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

'తెలుగు భాషారత్న' అవార్డుకు తుర్లపాటి ఎంపిక

ప్రజాశక్తి-నందిగామ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ 'తెలుగు భాషార త్న జీవన సాఫల్య' అవార్డుకు నందిగామ మండల పరిధిలోని అడవి రావులపాడు గ్రామ నివాసి తుర్లపాటి నాగభూషణరావు ఎంపికయ్యారు. నాలుగు దశాబ్దాలుగా వివిధ మీడియా సంస్థల ద్వారా అవిశ్రాంతంగా తెలుగు భాషా వికాసానికి అందిస్తున్న సేవలకు గానూ ఈ పురస్కారాన్ని తుర్లపాటికి అందజేస్తున్నట్లు అధికార భాషా సంఘం అధ్యక్షులు, తెలుగు భాషా అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇన్‌ఛార్జ్ అధ్యక్షులు పి.విజయబాబు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తెలుగు భాషకు ఎల్లలు లేవని చాటిచెబుతున్న తుర్లపాటికి ఫిబ్రవరి 5న ఆచార్య నాగార్జునా విశ్వ విద్యాలయంలోని డైక్ మెన్‌హాల్‌లో ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేయనున్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్రా పోటీలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 'ఆడుదాం ఆంధ్రా' టోర్నమెంట్స్ విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ యువతను క్రీడల్లో ప్రోత్సహించి, క్రీడారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే గొప్ప లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరం ప్రవేశానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ఫిబ్రవరి 23 వరకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ఎస్.తబిత తెలిపారు. 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరానికి ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ జాబితా ప్రకారం సీట్లు కేటాయింపు జరుగుతుందని అర్హులైన వారు http//apbrafcet. apcf. rr. Inలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

శామ్‌సంగ్ లైఫ్‌స్టైల్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన శామ్‌సంగ్ మొట్ట మొదటి లైఫ్ స్టైల్ స్టోర్‌ను ప్రారంభించినట్లు షోరూమ్ మేనేజర్ కె.సుప్రీత్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్ నందు ఆయన మాట్లాడుతూ రిటైల్ లీజర్, డ్రైనింగ్‌లకు సంబందించి ఈషోరూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రీమియం వినియోగదారులు, సాంకేతిక ఔత్సాహికుల అవసరాలను తీర్చే విధంగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బీకెసీ స్మార్ట్ ఫోన్లతో పాటు టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఇతర ఉత్పత్తులు అన్ని ఉంటాయని తెలిపారు.

కొనసాగిన న్యాయవాదుల దీక్ష

ప్రజాశక్తి - తిరువూరు : ఎపి భూమి యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ అధ్వర్యంలో తిరు వూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట న్యాయ వాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మూడో రోజు కూడా జరిగింది. నాగుబండి రామకష్ణ, కొత్తపల్లి ఆనంద స్వరూప్, షేక్ గౌస్, రావూరి నాగరాజు, దేవిసెట్టి రవీంద్ర బాబు, భూక్యా రామారావు దీక్ష చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంకురాత్రి జనార్దనరావు, సీనియర్ న్యాయవాదులు అత్తునూరు ప్రభాకరరెడ్డి, బి.ఎల్. గణేష్ సింగ్, మేకల నాగేంద్రప్రసా ద్, మర్చకట్ల కుమార్, నరసయ్య, పల్లెపాటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్‌లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : 63వ డివిజన్ రాజీవ్‌నగర్‌లో 15 రోజులుగా మంచినీటి సమస్య ఉండటంతో బుధవారం మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన గురువారం నుండి తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. స్థానిక సమస్యపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ఆధ్వర్యంలో స్థానికులు నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్ పరిష్కార చర్యలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి వైసిపి నాయకులు ఆవుతు శ్రీనివాసరెడ్డి మోదుగుల గణేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని దీక్ష

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బకాయి పడ్డ పిఆర్‌సి, అరియర్లు, పిఎఫ్ లోన్ల, పార్ట్ పేమెంట్లు, ఎపిజిఎల్ఐ మెచ్యూరిటీలు, లోన్లు సరెండర్, లీవ్ ఎన్కాష్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ విజయవాడలో యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర యూటీఫ్ అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి, జెడ్పిహెచ్ఎస్ చిల్లకల్లు హై స్కూల్ ఉపాధ్యాయులు జిల్లేపల్లి సుధానంద్ దీక్షకు ఏం ఎల్ సి కె.ఎస్. లక్ష్మణరావు దీక్షలో పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు.

ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రోడ్డు ప్రమాదానికి గురై వారిని సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలను కాపాడడం ద్వారా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను మరొకసారి తన మానవీయతను చాటు కున్నారు. మండలంలోని రెడ్డి నాయక్ తండ సమీపంలో అనుమంచిపల్లి గ్రామానికి చెందిన సుంకర సంతోష్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అటుగా వెళ్తున్న ఉదయభాను ఆ ప్రమాదాన్ని చూసి కారు ఆపి వెంటనే ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటుచేసి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫోన్లో వైద్యులతో మా ట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాల న్నా రు. అవసరమైతే ప్రత్యేక వైద్యం కొరకు విజ యవాడ ఆస్పత్రికి తరలించాలని సూచించారు.

ఎన్నికలకు మున్సిపల్ కమిషనర్‌ను దూరంగా ఉంచాలని వినతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఎన్నికల విధి నిర్వహణలో ఏఈఆర్‌ఓగా పనిచేస్తున్న కొండపల్లి మున్సిపాలిటీ కమీషనర్ వెంకటేశ్వర్లును ఎలక్షన్ ప్రక్రియకు దూరంగా ఉంచాలనీ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఎడిషనల్ డైరెక్టర్ ఆశాజ్యోతికి, జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ నాగేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేసినట్లు కొండపల్లి టిడిపి నాయకులు, కౌన్సిలర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నుండి గెలుపొందిన కౌన్సిలర్ల మనోభావాలను దెబ్బతీస్తూ, మెజారిటీ సభ్యులు కలిగి ఉన్న టిడిపి కౌన్సిలర్లను అభివృద్ధిలో భాగస్వాములు చేయకుండా, వారిపట్ల మున్సిపల్ కమీషనర్ ఉదాసీనంగా వ్యవహరి స్తున్నట్లుగా ఫిర్యాదు సినట్లు తెలిపారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వైసీపీ ప్రభుత్వం ప్రజలకు హాని చేసే విధంగా తీసుకువచ్చిన నూతన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని, న్యాయాన్ని గౌరవించి న్యాయవ్యవస్థ విలువలను పాలకులు పెంచాలని బుధవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయదేవత విగ్రహం ఎదుట పలువురు న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూహక్కు చట్టం అన్యాయమని న్యాయవాదులు, న్యాయవాదుల గుమస్తాలు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. పాలకులు న్యాయానికి సంకెళ్లు వేసి అధికార మదంతో చీకటి నూతన భూహక్కుల చట్టంతో ప్రజలను మోసం చేస్తూ వారి పబ్బం గడుపుకోవాలని చూడడం దుర్మార్గం అన్నారు. ప్రజలకు హాని కలిగించే లోపభూయిష్టమైన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది డి. పోతురాజు, న్యాయవాదులు, పుప్పాల ప్రసాద్, తిరుమాణి సత్యనారాయణ, కె వి ఎస్ ప్రకాశరావు, ఎండి మస్తాన్, జి శ్రీనివాస్, సర్వ లలిత కుమారి, కామేశ్వరరావు, మాదివాడ వెంకట నరసింహారావు, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ పాల్గొన్నారు.

భూ హక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయాలి
మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : భూ హక్కు చట్టానికి వ్యతిరేఖంగా ప్రజల్ని చైతన్యపరచాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో భూ హక్కు చట్టం వల్ల కలిగే నష్టాలు, అనుసరించాల్సిన పోరాట పంథాపై బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, భూ హక్కు చట్టంపై ప్రభుత్వమే వెనుకడుగు వేసేలా ఐక్యంగా కలిసి పోరాడుదామన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే చట్టాలను ఉల్లంఘిస్తున్న పరిస్థితులు ఉన్నాయనీ, అవినీతికి అధికారులే ఆజ్యం పోస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ సీనియర్ నేత మాలెంపాటి కాంచనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర నాయకులు వెలగపూడి ఆజాద్, ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకులు మత్తి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఎంఎల్ పార్టీనేత జన్ను జగన్, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, రైతుసంఘాల నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, యార్లగడ్డ శ్రీనివాసరావు, వేమూరి రత్నగిరిరావు, గుత్తికొండ రాము తదితరులు పాల్గొన్నారు.

బందరులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

సర్పంచులు, ఎంపిటిసిలు వాకౌట్

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామ పంచాయతీల నిధులు దారిమళ్లించి, గ్రామాల్లో అభివద్ధి పనులు చేసేందుకు రూపాయి కూడా లేకుండా చేసి ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులను ఉత్సవ విగ్రహాల్లా మార్చిందని ఆరోపిస్తూ సర్పంచ్ల సంఘం ఉమ్మడి కషాజిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్ ఆధ్వర్యంలో టీడీపీ సర్పంచ్లు, ఎంపీటీ సీలు ఉయ్యూరు మండలపరిషత్ సమావేశంలో నిరసన తెలిపి వాకౌట్చేశారు. మడలపరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు చీలి కల్పన అధ్యక్షతన జరిగిన సమావే శంలో జబర్లపూడి సర్పంచ్ ప్రసాద్, సాయిపురం సర్పంచ్ షేక్ జాన్ బాషా, చినఓగి రాల సర్పంచ్ యెనిగళ్ల శిరీష, కాటూరు ఎంపీటీసీ సజ్జా అనూష మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివద్ధి మండలి, కేంద్ర ప్రభుత్వ పథకం జలజీవన్ మిషన్లలో రా ప్రప్రభుత్వం సర్పంచ్లకు ప్రాధాన్యత లేకుండా చేసిందని, గ్రామ పంచాయతీలకు కేంద్రం విడుదలచేసిన ఆర్థిక సంఘ నిధులు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ఖాతాలో రూపాయి కూడా లేకుండా చేసిందని ఆరోపించారు. సర్పంచ్ల, ఎంపీటీ సీలకు విధులు, నిధులు, అధికారాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ విగ్రహాల్లా నిలిపిందని ఆగ్రహం వ్యక్తంచేసి నిరసరగా సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటి ంచి బయటకు వెళ్లిపోయారు.

వందల కోట్లతో గుడివాడలో అభివృద్ధి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : రాష్ట్రంలో ప్రతి ఇంటికి నూరు శాతం సంక్షేమ పథకాలు అందేలా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చౌటపల్లిలో రూ.61.52 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించిన ట్యాంకును నాని ప్రారంభించారు. కుల, మతాలకు అతీతంగా పేద వర్గాలందరికీ విద్యా, వైద్యం అందుబాటులోకి తేవడమే కాకుండా అర్హతే ప్రామాణికంగా పేద ప్రజల సొంతింటి కల నిజం చేసిన మోహాన్నతుడు ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. వందల కోట్ల రూపాలయలో గుడివాడలో అభివృద్ధి జరుగుతున్నా అభివృద్ధిని చూడలేని కొందరు విమర్శలు చేస్తున్నారనిఎద్దేవా చేశారు. గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెలగలేటి రమ్య, ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లేశ్వరి, మార్కెట్ యార్డు ఛైర్మన్ మాట్లా నాగమణి విక్టర్, వైకాపా కృష్ణాజిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ మేకల సత్యనారాయణ, వైకాపా నాయకులు కారే జోసఫ్, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, తహసీల్దార్ ఆంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలు అందిస్తున్న ఎంఎల్ఎ కొడాలి నాని

రంగు మారిన ధాన్యాన్ని కొనాలి

ప్రజాశక్తి-గన్నవరం : తుఫాను వల్ల తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం జరిగింది. సాంబశివరావు మాట్లాడుతూ.. తుఫాన్ వల్ల వందలాది ఎకరాల్లో దాన్యం తడిసిపోయిందన్నారు. ప్రభుత్వం ప్రతి గింజలను కొనుగోలు చేస్తామని చెప్పిందని కానీ ఆచరణలో ఒక గింజ కూడా కొనలేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళితే సంచులు లేవని చెబుతున్నారని తెలిపారు. దిక్కుతోచని స్థితిలో కమిషన్ వ్యాపారులు మిల్లర్ల వద్దకు వెళితే 1650 రూపాయలకు కొనాల్సిన ధాన్యాన్ని 1100 నుండి 1300 మాత్రమే కొంటున్నారని చెప్పారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉందన్నారు. అందువల్ల తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. తుఫానులో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించలేదని తక్షణమే దానిని చెల్లించాలన్నారు. మెట్ట పంటలైన పత్తి, వేరుసెనగ, కూరగాయ పంటలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు అవుటపల్లి సాంబయ్య, నల్లూరి ధర్మారావు, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో బుధవారం ఘనంగా జరిగాయి. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిణి కే ఝాన్సీ లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిగా గన్నవరం యంపిపి అనగాని రవి పోటీలను ప్రారంభించారు. ఉదయం ప్రారంభం అయినా పోటీలు రాత్రి విధ్యుత్ దీపాల వెలుగులో ప్రేక్షకులకు హర్షధ్వాన్నాల మధ్య ఉత్సాహంగా కొనసాగాయి. ఈ కార్యక్రమం లో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, జడ్ పి కో ఆప్షన్ సభ్యులు యం.డి గౌసాని, ఎం.పీ డి. ఓ సత్యకుమార్, ఈఓపిఆర్డి వెంకటేశ్వరమ్మ, జిల్లా క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరివీధి వెంకయ్య, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు హరి గోపాల్, బాలస్వామిలు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహి స్తున్న ఆడుదాంఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 7 నియోజక వర్గ స్దాయిలలో విజేతలైన వాలీ బాల్ క్రీడాకారులకు జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ప్రారంభించారు. 200 మంది క్రీడా కారులు ఈ పోటీలలో పాల్గొన్నట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. డియస్డిఓ ఝాన్సీ, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఎ.జె.ఎల్ నరసింహారావు ,విశ్రాంత పిడిలు వడ్లమూడి దేశపతి, నారాయణ కూడా పాల్గొని ఈ క్రీడలను పర్యవేక్షించారు. అనంతరం విజేతలక బహుమతులు అందించారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కరుణ కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గన్నవరంలో పోటీలు ప్రారంభిస్తున్న ఎంపిపి

గుడ్లవల్లేరులో బహుమతులు అందుకుంటున్న విజేతలు

ఫలితాలు విడుదల చేస్తున్న ఉపకులపతి జ్ఞానమణి

కృష్ణా వర్శిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి బుదవారం విడుదల చేశారు. మొత్తం 6773 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 3715 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఆయన తెలిపారు. ఉత్తీర్ణత శాతం 54.85 గా ఉందన్నారు. డిసెంబర్ లో పరీక్షలు నిర్వహించి జనవరి నెలలో ఫలితాలు విడుదల చేయడం, అంటే 20 రోజులలో ఫలితాలు ఇవ్వడానికి కషి చేసిన పరీక్షల విభాగం సబ్బందిని ఆయన అభినందించారు. ఫలితాల విడుదలలో రాష్ట్రం లోని ఇతర విశ్వవిద్యాలయల కంటే కష్ణా విశ్వవిద్యాలయం ముందు వుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మాచారి, పరీక్షల నియంత్రణ అధికారి డా కిరణ్ కుమార్, డా బాబురెడ్డి, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యురాలు డా విజయ కుమారీ, డాక్టర్ సల్మా, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్సులో విశ్వభారతి విద్యార్థిని

ప్రజాశక్తి - గుడివాడ : ఇంటర్‌నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్సులో విశ్వభారతి విద్యార్థిని మాజేటి వాగ్మిశ్రీ స్థానం సాధించడం గొప్ప విషయమని పాఠశాల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో విదార్థిని అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో కూచిపూడి కళాకారులు శివ పంచాక్షరిని ప్రదర్శించారు. అందులో తమ పాఠశాల విద్యార్థి మాజేటి వాగ్మిశ్రీ ఇంటర్ నేషనల్ వండర్‌బుక్‌లో స్థానం సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థినిని పలువురు అభినందించారు.

వైసిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాజాగా విడుదల చేసిన ఐదవ జాబితాలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబును బందరు పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, మాజీ మంత్రి, కీర్తిశేషులు సింహాద్రి సత్యనారా యణరావు తనయుడు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అవనిగడ్డ వైసిపి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారు. దీనిపై వైసీపీ వర్గాల్లో ఆనంద ఉత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కౌతవరం గ్రామంలో 100 వైసిపి కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. గుడివాడ టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వారికి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జడ్పీ వైస్ చైర్మన్ సాయన పుష్పావతి, టిడిపి నాయకులు వల్లభనేని బాబురావు, వడ్లమూడి దేశపతి, చిట్టి బొమ్మ నరసింహారావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

జిఒ 117 రద్దు చేస్తేనే మేలు

ప్రతిభ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు జంపాన సుధాకర్ ప్రజాశక్తికి తెలిపారు.

జిల్లా వాసులకు నిరాశే..?

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన మెగా డిఎస్సీలో కృష్ణాజిల్లాకు కొంత నిరాశే కలిగిందని పలువురు ఉపాధ్యాయ సంఘాల వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ల తరువాత ప్రకటించిన డిఎస్సీలో జిల్లాకు అతి తక్కువ స్థాయిలో పోస్టుల సంఖ్య ఉంటుందని భావిస్తున్నారు. జిల్లాలో 169 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు లెక్కలు తెలియచేస్తున్నాయి. వాస్తవానికి ఇంకా ఎక్కువ స్థాయిలో పోస్టులు ఉండాల్సి ఉంది. కాని ప్రభుత్వ చర్యల కారణంగా ఉపాధ్యాయుల పోస్టుల సంఖ్య క్రమంగా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జివో 117 వల్ల జిల్లాలో టీచర్ పోస్టులు మిగులు ఉన్నాయని ఇది రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు. దీని వల్ల ఒకటి రెండు తరగతులలో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండగా, 3, 4, 5 తరగతులను హైస్కూళ్లలో కలపడం కారణంగా ఉపాధ్యాయుల సంఖ్య కూడా కుదించివేశారు. గతంలో ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం కూడా వేరు వేరుగా ఉండేవి. ఇప్పుడు తెలుగు మీడియం రద్దు చేయడంతో ఒకే ఉపాధ్యాయులు రెండు మీడియంలను బోధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విధంగా ప్రభుత్వం నిర్ణయాల వల్ల డిఎస్సీ అభ్యర్థులకు కొంత నిరాశ మిగులుతుందని అంటున్నారు. మరోవైపు డియస్సీ కోసం ఎదురుచూసిన వారు రెగ్యులర్‌గా నోటిఫికేషన్ కూడా రాకపోవడంతో వయసు చాలక కొంత మంది నిరుత్సాహం కలుగుతుందన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలి : సుందరయ్య

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులు అన్ని భర్తీ చేయాలని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సుందరయ్య పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల తరువాత నోటిఫికేషన్ రానుందని, ఇది కొంత వరకు నిరుద్యోగులకు ఉపయోగపడినా, కేంద్ర ప్రభుత్వం ఉన్న పోస్టులన్నీ భర్తీ చేయాలని కోరిందన్నారు. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థల్లో సౌకర్యాలు కల్పించి అన్ని పోస్టులను భర్తీ చేయాలని తద్వారా విద్యారంగాన్ని కాపాడాలని కోరారు.

జిఒ 117 రద్దు చేయాలి :కనకారావు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ 117ను రద్దు చేస్తేనే కృష్ణాజిల్లాలో డిఎస్సీ అభ్యర్థులకు మేలు జరుగుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు తెలిపారు. జిల్లాలో సర్ ప్లస్ ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాకు ఒక టీచర్ పోస్ట్ కూడా వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే ఒక్కొక్క సెక్షన్‌కు 60 మంది విద్యార్థులను కలిపి వారికి ఒకే ఉపాధ్యాయుడు బోధించే విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించి వేశారన్నారు. మరోవైపు దీనివల్ల ఎస్జిటి పోస్టులు సంఖ్య తగ్గిపోయిందని ప్రభుత్వం తెలుగు మీడియం రద్దు చేయడంతో ఉపాధ్యాయుల సంఖ్య కూడా తగ్గిపోవడానికి ఒక కారణమైందన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి : మేయర్

ప్రజాశక్తి-విజయవాడ: నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , కమిషనర్ స్వప్నిల్ దిన్కర్ బుధవారం 63వ డివిజన్ రాజీవ్ నగర్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...

రాజీవ్ నగర్ ప్రాంతంలో ఏర్పడుతున్న నీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారిపై ప్రధాన కాలువ నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం వారి అనుమతులు పొందడంతో పాటు పనులను సత్వరమే ప్రారంభించాలన్నారు.రాజీవ్ నగర్ ప్లే స్కూల్ పార్క్ స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే 25వ డివిజన్‌లోని కాలువ గట్టు ప్రాంత ఫెన్సింగ్ నిర్మాణం, డ్రైన్ నిర్మాణం, సీతారాంపురం పంపింగ్ స్టేషన్, బీటీ రోడ్ అభివద్ధి తదితర పనులను ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజ, చీఫ్ ఇంజినీర్ ఎం ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, కార్పొరేటర్ శకుంతల దేవి పాల్గొన్నారు.

ఆఫీస్ చిరునామా మార్పు

హిందుస్తాన్ ఫైనాన్స్ ప్రై.లి॥ (బిసి పార్టనర్ జి.యు.సి.సి) కస్టమర్లకు విజ్ఞప్తి చేసేది ఏమనగా హిందుస్తాన్ ఫైనాన్స్ ఆఫీస్ పాత చిరునామా డి.నెం. 59ఏ-16-13/11ఏ, దుర్గా భవాని కాంప్లెక్స్ 2వ అంతస్తు, ఆర్.టి.సి కాలని, పంటకాలువ రోడ్డు, యన్.టి.ఆర్ జిల్లా, ఏ.పి-520008. నుండి డి.నెం.11-90, 3వ అంతస్తు, టైం హస్పిటల్ దగ్గర, కునపారెడ్డి వీధి, అశోక్ నగర్, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా, ఏ.పి-520007కు మార్చడం జరిగినది. ది. 01-02-2024 నుండి ప్రారంభం.

రిజినల్ మేనేజర్ - యస్.కె సైదులు
సెల్ నెం. 9441546454.

IN THE COURT OF THE XII ADDL. DISTRICT AND SESSIONS JUDGE (FTC) VIJAYAWADA

I.A.NO.338/2023 in I.A.NO.515/2019 in O.S.NO.392/2014

Between:
Kanaparthi Kanaka Durga and 2 others ... Petitioners
AND
Amarapu Ramarao and another ... Respondents

To,
R1: Amarapu Ramarao, S/o. Late Pichaiah, R/o. D.No.61-21-4/1, Ayyappa Swamy Road, Ramalingeswara Nagar, Vijayawada.

పై నెంబరు పిటీషన్‌లోని 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీరు ది.23-02-2024న ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేదీ: 23-02-2024

కె. ప్రసాదరావు, అడ్వకేట్
పటమట, విజయవాడ

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

I.A. 696/2023 in OS 45/2016

Between :
Petitioner / Plaintiff :
Salamkayala Subrahmanyeswara Rao
And
Respondent/ Defendant :
Yara Damodara Rao

పై నెంబరు గల ఐ.ఎ.లో రెస్పాండెంటు/ప్రతివాదియైన యారా దామోదరరావు S/o గంగయ్య, వాంబేకాలనీ, దొండపాడు రోడ్డు, గుడివాడ, కృష్ణాజిల్లా. వారికి U/s 152 & 153 of C.P.C. ప్రకారం నోటీసు నిమిత్తం ది. 23-02-2024కి వాయిదా అయివున్నది. మీకు ఆక్షేపణలు వున్న యెడల మీరుగాని, మీ తరపున మీ న్యాయవాది గారు గానీ వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు హాజరు కావలయును. లేనిచో పరోక్షంగా విచారించబడును.

Yarlagadda Purna Mallikharjuna Prasad,
Advocate for Petitioner/ Plaintiff
Advocate, Avanigadda.

ఐదో జాబితాలో ఇద్దరికి చోటు

చేశారు. ఆయన మరణాంతరం రాజకీయాలకు ఆయన కుటుంబం దూరంగా ఉంటోంది. అనూహ్యంగా సత్యనారాయణ కుమారుడు హైదరాబాద్‌లో వైద్య సేవలు అందిస్తున్న చంద్రశేఖరరావును అవనిగడ్డ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం రాజకీయ చర్చకు దారి తీసింది.

నాలుగు అసెంబ్లీ స్థానాల్లో ఇన్‌ఛార్జిలు

ఐదు జాబితాల్లో కృష్ణాజిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగు స్థానాలకు వైసిపి ఇన్‌ఛార్జిలను ప్రకటించింది. మచిలీపట్నం, పెడన, పెనమలూరు, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలకు వైసిపి అధిష్టానం ఇన్‌ఛార్జిలను ప్రకటించింది. పెడన ఇన్‌ఛార్జిగా ఉప్పాల రాము, పెనమలూరుకు మంత్రి జోగి రమేష్, మచిలీపట్నంకు పేర్ని కృష్ణమూర్తిని ఇన్‌ఛార్జిలుగా ప్రకటించింది. తాజాగా అవనిగడ్డ ఇన్‌ఛార్జిగా సింహాద్రి చంద్రశేఖరరావు పేరును ఖరారు చేసింది.

కేంద్ర బడ్జెట్‌పైనే ఆశలు

నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కేంద్రం మరోసారి ఉత్తర్వులు ఇచ్చింది. బడ్జెట్‌లో ప్రాజెక్టు ముందుకు సాగడానికి ఏ మేరకు కేటాయిస్తుందనేది చూడాల్సి ఉంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. విమానాశ్రయంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. వీటితోపాటు మచిలీపట్నంలో ఫిషింగ్ హార్బర్, నిమ్మకూరులో బెల్ కంపెనీ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. నాగాయలంక మండలంలో గుల్లలమోద వద్ద మిస్సైల్ లాంచింగ్ సెంటర్ నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఏడాదిన్నర నుంచి పనులు నిలిచిపోయాయి. మరోపక్క ఈ ప్రాజెక్టు గుజరాత్ తరలిపోతుందనే ప్రచారం సాగుతోంది.

ప్రతిపాదనల్లోనే పారిశ్రామిక కారిడార్

వ్యవసాయ యాంత్రీకరణ, ఆక్వా విస్తరణతో జిల్లాలో వ్యవసాయ కార్మికులకు ఉపాధికి దూరమవుతున్నారు. ఏటా పనిదినాలు తగ్గిపోతున్నాయి. కార్మికులకు తిరిగి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి జిల్లాలో పారిశ్రామిక వృద్ధికి కేంద్రం తోడ్పాటు అందించాల్సి ఉంది. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా కృష్ణాజిల్లా ఉంది. ఈ పారిశ్రామికకారిడార్ ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. పారిశ్రామికవాడలకు భారీగా భూములు సేకరించినా పరిశ్రమలు మాత్రం ఏర్పాటు కాలేదు. బాపులపాడు మండలం మల్లవల్లిలో 1200 ఎకరాల్లో ఏర్పాటు చేసిన మోడల్ పారిశ్రామికవాడ, వంద ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఫుడ్‌పార్కులలో నామమాత్రంగానే పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. గన్నవరం మండలం వీరపనేనిగూడెంలోనూ పారిశ్రామికవాడలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆయా ప్రాంతాల్లో కేంద్రం రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తేనే ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలు వృద్ధికి అవకాశం ఉంది. జాతీయ ఉపాధిహామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వర్కుల్లో గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు సాగేవి. కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా విడుదలవ్వకపోవడంతో జిల్లాలో వందలాది సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాలు నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. అనేక గ్రామాల్లో ఏళ్ల తరబడి మొండిగోడలతో దర్శనమిస్తున్నాయి.

ఎన్‌హెచ్ 216కు మోక్షం ఎప్పుడో!

గతంలో స్టేట్ హైవేగా ఉన్న మచిలీపట్నం, పెడన, గుడివాడ, హనుమాన్ జంక్షన్, నూజివీడు, తిరువూరు మండలం లక్ష్మీపురం వరకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చారు. నాలుగు జాతీయ రహదారులను కలుపుతూ సాగే ఈ రహదారిని నాలుగు వరసలకు విస్తరించడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. పామర్రు-చల్లపల్లి మధ్య మరో రహదారిని కేంద్రం అభివృద్ధి చేయాల్సి ఉంది. ఈ రహదారులకు కేంద్రం నిధులు విడుదల చేయాల్సి ఉంది.

వాహనదారులకు టోల్ పోటు తగ్గేనా?

జాతీయ రహదారుల నిర్మాణంతో పాటే జిల్లాలో నూతనంగా టోల్‌ప్లాజాలను కేంద్రం ఏర్పాటు చేస్తోంది. 216 జాతీయ రహదారిపై బంటుమిల్లి మండలంలో, అవనిగడ్డ వసతిగృహం సమీపంలో, అవనిగడ్డ-పులిగడ్డ వంతెన వద్ద మూడు టోల్ ప్లాజాలు ఏర్పాటయ్యాయి. ఎన్‌హెచ్ 65 మచిలీపట్నం- విజయవాడ రోడ్డులో కంకిపాడు సమీపంలో మరో ప్లాజా ఏర్పాటు చేశారు. పొట్టిపాడు వద్ద మరో టోల్ ప్లాజా ఉంది. టోల్ ప్లాజాలు వాహనదారులకు భారంగా మారాయి. టోల్ ప్లాజాలు కుదించాలని ఎప్పటి నుంచో వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ బడ్జెట్‌లో టోల్ ప్లాజాల కుదింపుపై ప్రభుత్వం ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందనేది వేచిచూడాల్సి ఉంది.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: KRISHNA AT GUDIVADA

E.P. No. 14/2023, in O.S. No. 70/2018

Between :
Tadisetti Venkata Bala Subramanyeswara Rao ... Plaintiff / DHR
AND
Sugurthi Srinivasa Rao ... Defendant / JDR

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్‌కు నోటీసు అమలు నిమిత్తం ది. 21-12-2024వ తేదీన వాయిదా అయి వున్నది. సదరు తేదీన జెడిఆర్ స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట ఆ రోజు ఉదయం 10-30 గం.లకు హాజరయి మీకు ఎటువంటి ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలిచేయడమైనది.

వాయిదాతేది : 21-2-2024

ఇట్లు
వై.కళ్యాణి,
అడ్వకేట్, పామర్రు.
సెల్ : **99665 71387**

IN THE COURT OF IV ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

E.P.NO.112/2023 in O.S.NO.733/2020

Between:
Chaitanya Kumar Garikapati ... DHR
V/S
To,
Koneti Rambabu ... JDR
S/o. Koneti Ankel Babu
R/o. 22-76/13, Flat No.GF-1
Sri Venkateswara Nilayam, Sub Station Road, Beside HP Petrol Bunk, Ballem Vari Veedhi, Prasadampadu, Vijayawada.

Please take notice, that the above EP. 112/2023 filed against you. On the file of IV Addl. Junior Civil Judge, Vijayawada is posted on 29-02-2024 for your appearance. Appear in person (or) through advocate on 29-02-2024 by 10:30 am before the above court, else the matter will be decided by in your absence.

/// by the court order ///

Dt: 30-01-2024 — **Gousia Pyari**
Vijayawada — Advocate for DHR

గ్రామ పంచాయతీ కార్యాలయం - నాగాయలంక

నాగాయలంక మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:440/2024 — **తేదీ: 31-01-2024**

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం నాగాయలంక గ్రామ పంచాయతీలో ఈ దిగువ షెడ్యూల్ పనులు చేయుటకు 2024-25 సం॥నకు సీల్డుటెండర్లు ది.08-02-2024వ తేదీ ఉదయం 10-00 గం.ల నుండి 11-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొని, అదేరోజు మధ్యాహ్నం గం.3-00లకు హాజరైన టెండరుదార్లు సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు ఆఫీస్ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కాలము	ధరావత్తు
1.	రే॥కా॥పద్ధతిపై పారిశుధ్య పనులు చేయుటకు 24మంది	1.04.2024 నుండి 31.3.2025 వరకు	5000/- డిపాజిట్ హామీపత్రం
2.	వీధి దీపముల రిపేర్లు చేయుటకు విద్యుత్ ఎలక్ట్రిషియన్-2 (ఇద్దరు)	॥	2000/- డిపాజిట్ హామీపత్రం
3.	పి.డబ్ల్యు.ఎస్ మోటార్ ఆపరేటర్‌గా పనిచేయుటకు-1	॥	1000/- డిపాజిట్ హామీపత్రం
4.	పంచాయతీ పారిశుధ్యపు ట్రాక్టర్ మరియు JSS వ్యాన్ డ్రైవర్లు-3 (ముగ్గురు)	॥	3000/- డిపాజిట్ హామీపత్రం
5.	పబ్లిక్ లెట్రిన్స్ శుభ్రపరుచు నిమిత్తము -1 (ఒకరు)	॥	1000/- డిపాజిట్ హామీపత్రం
6.	గ్రామపంచాయతీ చేతిపంపు సామాన్లు సప్లయ్ చేయుటకు	॥	2000/- డిపాజిట్ హామీపత్రం
7.	గ్రామ పంచాయతీకి అవసరమగు స్టేషనరీని సప్లయ్ చేయుటకు	॥	2000/- డిపాజిట్ హామీపత్రం
8.	గ్రామపంచాయతీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామాన్లు సప్లయ్ చేయుటకు	॥	2000/- డిపాజిట్ హామీపత్రం

పంచాయతీ కార్యదర్శి నోట్ : 1.గ్రామ పంచాయతీ నిధుల నిల్వలనుబట్టి జీతాలు చెల్లింపులు చేయబడును.
2.పిడబ్ల్యుఎస్ మోటారు ఆపరేటర్ ఐటిఐ, ఫిట్టర్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
3.విద్యుత్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేయుటకు ఐటిఐ ఎలక్ట్రికల్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
4. పంచాయతీ ట్రాక్టర్ మరియు జెఎస్‌ఎస్ వ్యాన్ డ్రైవర్లు హెవీ లైసెన్స్ సర్టిఫికెట్ జతపర్చవలెను.
5.పూర్వ అనుభవమున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
6.టెండర్లను రద్దుపరుచు అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు.
7. ధరావత్తు చెల్లించి రశీదు జిరాక్స్ వుంచి టెండరు వేయవలెను.
8. గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండరు ఖాయపర్చబడును.

సం/- కె.అంకాలు
సర్పంచ్
గ్రామ పంచాయతీ, నాగాయలంక

(సం॥) జె.హెచ్.వి.పవన్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, నాగాయలంక

టిడిపితోనే బిసిలకు న్యాయం : యార్లగడ్డ

ప్రజాశక్తి-ఉంగుటూరు : బీసీలు అంటే బ్యాక్ వార్డ్ క్యాస్ట్ కాదని, బ్యాక్ బోన్ క్యాస్ట్ అని తెలుగు దేశంపార్టీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. జయహో బిసి కార్యక్రమం లో భాగంగా ఉంగుటూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్రావు మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ తోనే బిసిలకు న్యాయం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం లో బిసిలకు ఆదరణ పథకాలు తీసుకువచ్చి వారిని ఆర్థికంగా నిలబెట్టడం లో తెలుగు దేశంపార్టీ కషి మరువలేనిది అని అన్నారు.అధికారంలోకి రాగానే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ కొండేటి కొండలరావు, మాజీ ఎంపీటీసీ దొంతు చిన్న, రాష్ట్ర నాయకులు బచ్చుల బోస్, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, బత్తిన దాసు, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మోదుగుమూడి సత్యనా రాయణ పాల్గొన్నారు. ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముఖ్యమంత్రి జగన్‌ను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండల స్థాయి జయహో బీసీ సదస్సు బుధవారం రాత్రి హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్డులో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ లర్పించారు. అనంతరం యార్లగడ్డ మాట్లాడుతూ బలహీనవర్గాలకు స్వాతంత్ర్యం వచ్చింది ఎన్టీఆర్ టీడీపీని స్థాపించాకే అని వైసీపీ పాలనలో బీసీలను అణిచి వేశారన్నారు. బీసీల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని పార్టీకి బీసీలే వెన్నుముక అన్నారు. రాష్ట్ర బీసీ విభాగం నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, కృష్ణాజిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, గన్నవరం జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యార్లగడ్డ వెంకట్రావు

గుణదలమాత నవదిన ప్రార్థనలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దక్షిణ భారతదేశంలోనే రెండవ అతిపెద్ద కతోలిక పుణ్యక్షేత్రంగా ఉన్న గుణదల మేరిమాత నూరు వసంతాల మహోత్సవ నవదిన ప్రార్థనలు బుధవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ కతోలిక పీఠం రెవరెంట్ బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు , మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, సోషల్ సర్వీస్ సెంటర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితర గురువులు గుణదల మాత 100 వసంతాల పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా బిషప్ జోసఫ్ రాజారావు మాట్లాడుతూ మరియమాతను ఆశ్రయిస్తే కోర్కెలు నెరవేరుతాయని అన్నారు. గుణదల మేరిమాత ఉత్సవాల సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద గల సెంట్ పాల్స్ కథెడ్రల్ నుండి గుణదల మాత పుణ్యక్షేత్రం వరకు లూర్దుమాత స్వరూపంలో భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, ఛాన్సలర్ ఫాదర్ బి.ఆనంద్, రెక్టర్ యేలేటి విలియం జయరాజు, డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఎస్ఎస్‌సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, పలువురు ఫాదర్లు పాల్గొన్నారు.

బత్తిన రామ్మోహనరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : సిపిఎం సీనియర్ నాయకులు బత్తిన రామ్మోహనరావు (రాము) 9వ వర్ధంతి బుధవారం సింగ్‌నగర్‌లో నిర్వహించారు. 59వ డివిజన్ లీలా సుందరయ్య భవన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి బత్తిన వివేకానంద నివాళులర్పించారు. స్థానిక సిపిఎం సీనియర్ నాయకులు ఎ.పున్నారావు అధ్యక్షతన జరిగిన సభలో సిహెచ్.బాబూరావు, శ్రీదేవి మాట్లాడుతూ చొక్కాలు మార్చినట్లు రోజుకొక పార్టీలో ఉంటున్న ఈ రోజుల్లో నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రజా సమస్యలే తమ జీవితంగా పనిచేసిన బత్తిన రాము ప్రజల హృదయాల్లో ఉంటారన్నారు. సింగ్‌నగర్ ప్రాంతంలో పేద వర్గాలు నివసిస్తున్న కాలంలో వయోజన పాఠశాల నడిపి విద్యాభ్యాసం చేయించిన ఘనత ఆయనదని అన్నారు. 1982లో సింగ్ నగర ప్రాంతంలో ఇళ్ళకు పన్నులు వేసే క్రమంలో పేదలు నివసిస్తున్న ప్రాంతంలో పన్నులు రద్దు చేయాలని జరిగిన పోరాటంలో రాము ముందున్నారని అన్నారు. విజయవాడ నగరంలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న కమ్యూనిస్టులు ప్రజారంజక పాలన అందించాయని గుర్తు చేశారు. సింగ్ నగర్ పాయకాపురం ప్రాంతానికి కృష్ణా నది నుండి మంచినీరు అందించటం వంటి కార్యక్రమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు సిపిఎం సిఐటియు నాయకులు బి.రూబెన్‌కుమార్, ఎన్.సన్యాసిరావు, ఎం.నాగార్జున పాల్గొన్నారు.

పేర్ని నాని వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మాజీ మంత్రి పేర్ని నాని.. టిడిపి నాయ కులు కొల్లు రవీంద్రపై చేసిన ఆరోపణలను మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం మాజీ కౌన్సిలర్లు బొడ్డ శ్రీను, కాసాని భాగ్యారావు, 41వ డివిజన్ ఇంచార్జ్ కిలాని అచ్చం నాయుడులు ఖండించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నిండా అవినీతి బురదలో మునిగి ఉన్న పేర్ని నాని ఆ బురదను తెలుగుదేశం పార్టీ నాయకులు అంటించాలని చూస్తున్నాడని విమర్శించారు. ఎన్నికలు మరో నెలలో ఉండగా ఇప్పుడు పేదలకు ఇళ్ల పట్టాలు ఇల్లు స్థలాలు అని హడావిడి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాధికార కన్వీనర్ అక్కుమహంతి రాజా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గోకుల్ శివ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు రాయపూడి చిన్ని పాల్గొన్నారు.

పలువురు ఎండిఓలకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చల్లపల్లి మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉంచడంలో చల్లపల్లి ఎంపిడిఓ సిహెచ్.చిన రాట్నాలు పనితీరు ప్రశంసనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చే అభినందించబడి ప్రశంసా పత్రం అందుకున్న చల్లపల్లి ఎంపిడిఓ చిన్న రాట్నాలను సురేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్, బి. శరత్, ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లావణ్యకు సన్మానం : సచివాలయాల, మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడంలో సహాయకారిగా విశేష కృషి చేసినందుకుగాను చల్లపల్లి-1 సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి వేమూరి లావణ్యను అధికారులు ఘనంగా బుధవారం సన్మానించారు. క్రీడా పోటీల నిర్వహణలో ఆటగాళ్ళను ఎప్పటికప్పుడు కోఆర్డినేషన్ చేసుకోవడంలో, నిర్ణయించిన సమయానికి పోటీలు జరిగేలా చూడటంలో , క్రీడా ప్రాంగణంలో అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో , పోటీ ఫలితాల రిపోర్టులను ఎప్పటికప్పుడు అధికారులకు అందించడంలో లావణ్య విశేష కృషి చేశారని అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎంపిడిఓ చెకు చినరాట్నాలు, ఇ.ఒ.పి.ఆర్.డి బి.అశోక్, చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు, పురిటిగడ్డ, యార్లగడ్డ, మంగళాపురం పంచాయతీ కార్యదర్శులు పి.రాంబాబు, హరీష్, సుబ్బారావులు పాల్గొన్నారు.

ఎంపీడీవో స్వర్ణలతకు ఘన సత్కారం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా పనిచేసి పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లిన తుంగల స్వర్ణలతను బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఘనంగా సత్కరించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సంయుక్తంగా స్వర్ణలతను దుశ్శాలువాలు సత్కరించారు. నాలుగున్నర సంవత్సరాలుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి గా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రజా ప్రతినిధులను అధికారులను సమన్వయ పరచుకుంటూ మండల అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,ఎంపిపి ఈడుపుగంటి రాజామణి తదితరులు ఆమె చేసిన సేవలను కొనియాడారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు ప్రజాప్రతినిధులు ఆమెను సత్కరించిన వారిలో ఉన్నారు.

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఎంపిడీఓ శేషగిరిరావు కృషి మరువలేనిదని జెడ్పిటిసి ఎం డి అమీర్ భాష అన్నారు జనరల్ ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగంగా ఎంపీడీవో శేషగిరిరావు గుంటూరు జిల్లాకు బదిలీ కావడంతో ఆయనకు బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ రమేష్, పంచాయతీరాజ్ ఏఈ బాబూరావు, ఎంఈవో 2 జె సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శులు జి సత్య సాయిబాబు, దీప్తిలు సన్మానించారు.

చల్లపల్లి మండలంలో...

తోట్లవల్లూరు మండలంలో..

ఆరేళ్లు అయ్యింది... నష్టపరిహారం ఇవ్వండి

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ ముందు మిర్చి రైతుల నిరసన

ప్రజాశక్తి-అజిత్ సింగ్ నగర్ : ఆరేళ్లు దాటుతున్నా నష్టపరిహారం ఇవ్వకపోవడంలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం పెనుగోలను గ్రామానికి చెందిన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ 2017లో కల్తీ మిర్చి నారు వల్ల నష్టపోయిన రైతుల కోసం 18 నెలలు పోరాడామని తెలిపారు. అప్పటి జిల్లా కలెక్టర్, జెడి, వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు ఎకరాకు రూ.90 వేలు నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయించా రన్నారు. ఆరేళ్ళు గడుస్తున్నా నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. అప్పుడు జరిగిన చర్చల్లో రైతు సంఘం నేతలను బయటకు పంపించి ఎకరానికి రూ.30 వేలు చొప్పున నష్టపరిహారం ఇచ్చేలా బలవంతంగా రైతులను ఒప్పించారన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఎకరానికి రూ.90 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు సైదులు, వీరభద్రం, బాణాల పూర్ణయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బాపులపాడు తెలుగు మహిళ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: వైసీపీ ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోయే శాసనసభ ఎన్నికల్లో టీడీపీ పార్టీ ప్రభంజనం సష్టించబోతుందని రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరు సాయి కళ్యాణి అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగు మహిళ కమిటీని ఎన్నుకునేందుకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలుగు మహిళల జనరల్ బాడీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు.గ్రామ తెలుగు మహిళ కమిటీ అధ్యక్షురాలుగా దోనవల్లి నాగ శిరోమణి,ప్రధాన కార్యదర్శిగా నెరుసు రమాదేవి, ఉపాధ్యక్షు రాలుగా దోమవరపు స్వర్ణ,కోశాధికారిగా దేవరకొండ నాగమణి మరియు ఐదుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, మచిలీపట్నం పార్లమెంటు తెలుగు మహిళ అధికార ప్రతినిధి వడ్డెల్లి లక్ష్మీకుమారి, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి,ఎంపిటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కొడాలిని కలిసిన అసిస్టెంట్ కమిషనర్

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కృష్ణారావు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ను స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలన్నారు.

వైసిపి పాలనలో చేతివృత్తిదారులకు అన్యాయం : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : వైసిపి ప్రభుత్వ పాలనలో చేతివృత్తి దారులు దారుణంగా నష్టపోయారని గుడివాడ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీనివాస సెంటర్‌లో పట్టణ స్వర్ణకారుల సంఘం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌లతో పాటు వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలు నిబంధనలు పెట్టి, చేతివృత్తిదారులకు అందించే ప్రోత్సాహకాలను ఎత్తివేయడంతో అనేక వృత్తులు కనుమరు గవుతున్నా యన్నారు. టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో స్వర్ణకారులపై ఉన్న అడ్డగోలు నిబంధనలు ఎత్తేవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షుడు కోట సూరిరాజు, ప్రధాన కార్యదర్శి మందపాటి మోహన బ్రహ్మాజీ, గోల్డ్ స్మిత్ యూనియన్ నాయకులు వేముల శ్రీను, మౌళి, దుర్గాప్రసాద్, గోపి, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు భవిరి శంకర్నాథ్, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు సయ్యద్ మున్వర్, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు

సిపిఎం నాయకులు బివిఎస్‌కు శ్రీనివాసరావు పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం కృష్ణాజిల్లా పూర్తి కాలం కార్యకర్త బి.వి.శ్రీనివాస్‌ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు బుధవారం పరామర్శించారు. సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాస్ విజయవాడలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే వి.శ్రీనివాసరావు, బాబూరావు ఆస్పత్రికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చేతి మణికట్టు విరిగిన నేపథ్యంలో వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

ఎన్నికల సిబ్బందికి అవగాహన

మాట్లాడుతున్న జెసి సంపత్ కుమార్

ప్రజాశక్తి - మైలవరం : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలంటే ఎన్నికల సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. త్వరలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా ఎలక్షన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రధాన పోలింగ్ కేంద్రంలో మినిమం ఫెసిలిటీస్ ఉన్నాయా లేవో పరిశీలించాలని, ఫెసిలిటీస్‌కు సంబంధించిన బాధ్యతలు అప్పజెప్తున్నామని ఎలాంటి లోపాలు లేకుండా ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ జి.వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అప్పల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - వత్సవాయి : అప్పుల బాధతో మరో రైతు ఉరి వేసుకొని మృతి చెందాడు. పోలీసులు కథనం ప్రకారం... భీమవరం గ్రామానికి చెందిన పిట్టంపల్లి కోటయ్య 37 ఆవులకు 5 ఎకరాల పొలం తీసుకొని సాయం చేస్తున్నాడు. మూడు సంవత్సరాల నుండి 10 లక్షలు మేర అప్పులు ఉండటంతో ఆదివారం రాత్రి ఇంట్లోనే పురుగలమందు తాగాడు. గమమించిన కుటుంబీకులు ఆస్పత్రికి తరలిస్తుండగా మంగళవారం రాత్రి మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడున్నారు. మృతుని భార్య త్రివేణి ఫిర్యాదు మేరకు వత్సవాయి ఎస్ఐ బి.అభిమన్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్లాట్ల కేటాయింపు వాయిదా

విజయవాడ : భూ సమీకరణ పథకంలో భూములను ఏపీ సీఆర్డీఏ రైతులకు ప్లాట్లు కేటాయించే విధానాన్ని 31వ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీకి వాయిదా వేశారు. నెక్కల్లు, నిడమర్రు గ్రామా లకు సంబంధించి మూడో విడత లాటరీకి నోటీసులిచ్చినా హాజరు కాకపోవడంతో 7వ తేదీకి వాయిదా వేసి మరో అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు వెలగపూడి, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఉద్దండరాయనపాలెం గ్రామాలకు లాటరీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రజల్లో క్రీడా సంస్కృతి ద్వారా ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను పండగ వాతావరణంలో నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీలను ఆడుదాం ఆంధ్రా జిల్లా నోడల్ అధికారి డా. పి.సంపత్ కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా క్రీడల అభివద్ధి అధికారి (డీఎస్‌డీవో) ఎస్ఏ అజీజ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ అనిత, జిల్లా స్పోర్ట్స్ అంబాసిడర్లు అబ్దుల్ రజాక్ (ఫుట్‌బాల్), భావన (సాఫ్ట్ టెన్నిస్) తదితరులతో కలిసి కలెక్టర్ బుధవారం ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం జిల్లాస్థాయి పోటీలు ప్రారంభమయ్యా యని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ కేటగిరీల్లో ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతా యన్నారు. జిల్లాస్థాయి విజేతలు ఫిబ్రవరి 6 నుంచి విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానంలో నిలిచిన జట్లకు రూ. 5 లక్షలు, ద్వితీయ స్థానానికి రూ. 3 లక్షలు, తతీయ స్థానానికి రూ. 2 లక్షల నగదు బహుమతి ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ విభాగంలో మొదటి స్థానానికి రూ.2 లక్షలు, ద్వితీయ స్థానానికి రూ. లక్ష, తతీయ స్థానానికి రూ. 50 వేలు బహుమతి ఉంటుందని వివరించారు. జెసి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో 69 మ్యాచ్‌లు జరగనున్నాయనిన్నారు. జిల్లాస్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతి,బ్యాడ్మింటన్‌లో వరుసగా రూ.35 వేలు, రూ. 20 వేలు, రూ. 10 వేలు బహు మతి ఉంటుందని వివరించారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు, ప్రతిభను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, ప్రోత్సహించే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఆడుదాం ఆంధ్రా క్రీడా పండగను ప్రారంభించారని పేర్కొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

మానసిక వైద్య నిపుణులు అయోధ్య ఆర్కే

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ నియమబద్ధ ప్రణాళికను రూపొందించుకొని విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రముఖ మానసిక వికాస వైద్య నిపుణులు అయోధ్య ఆర్కే , మానస కాజా చెప్పారు. పాతబస్తీలోని ఎస్‌కేపివి హిందూ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్న 50 రోజుల సమయాన్ని విద్యార్థులు నియమబద్ధ ప్రణాళిక వేసుకొని విద్యనభ్యసించాలని సూచించారు. సరదాలు, ఆటలకు దూరంగా ఉండి కష్టపడి చదివి ఇటు పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు. పాఠశాల కార్యదర్శి కెఎల్‌వి మోహనరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపాధ్యాయుల ప్రతినిధి సిహెచ్ రాజశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు ఇందిరా, ఆనందకుమార్, ఎస్ వెంకటేశ్వరరావు, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోల్లో వృద్ధుల సమస్యల్ని పొందుపర్చాలి

విజయవాడ : సమాజంలో భాగంగా ఉండి, ఎన్నికల ఓట్లను సైతం ప్రభావితం చేస్తున్న వృద్ధుల సమస్యల పరిష్కారంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల సందర్భంలో అయినా మ్యానిఫెస్టోలో మా సమస్యలు పొందుపరచాలని ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బందరు లాకులు వద్ద ఉన్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వెంపరాల నారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కె.రామచంద్రరావు మాట్లాడారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చే అంశాలు టిడిపి, వామపక్షాలు కాంగ్రెస్, వైసిపి, జనసేన, కాంగ్రెస్ తదితర రాజకీయ పార్టీల అగ్ర నాయకులకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. వద్ధుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని జాతీయ వృద్ధుల కమిషన్, తల్లిదండ్రుల పోషణ చట్టం అమలు జరగాలని, ఎవరూ క్లయిమ్ చేయని కోట్లాది రూపాయిల సొమ్మును వద్ధుల సంక్షేమం కోసం కేటాయించాలని ప్రతి జిల్లాలో వద్ధుల ఆశ్రమాలు ఏర్పాటు చేయాలి, ప్రతి జిల్లాలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కలెక్టర్ స్థాయి అధికారిని కేటాయించాలని, రైల్వే ప్రయాణంలో రాయితీలు ఇవ్వాలని కోరారు. దేవాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు వైద్యశాలలో వద్ధుల కోసం ప్రత్యేక స్థానం ఇవ్వాలని, వద్ధాప్య పింఛన్లు ఐదువేల కు పెంచాలని బస్సులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. సంఘం రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు మోతుకూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వేమూరు బాబూరావు ప్రతినిధులు డి.సాంబశివరావు, బి.కైలాసనాథ్, యువి.సాగర్, వేల్చూరి రాంబాబు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో ఆసిఫ్ పర్యటన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గం 55వ డివిజన్‌లో పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ షేక్ ఆసిఫ్ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ శీరంశెట్టి పూర్ణచంద్రరావుతో కలిసి బుధవారం 55వ డివిజన్ 173 సచివాలయం ఆరు పంపుల బావి దగ్గర నుండి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రజలను ఆసిఫ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేనకి ఓటు ఎందుకు వేయాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. డివిజన్లో రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్ కోట్ల రూపాయలతో అభివద్ధి పర్చినట్లు తెలిపారు. ప్రజల నుండి అపూర్వమైన స్వాగతం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐడిసి చైర్మన్ పుణ్యశీల, కార్పొరేటర్లు హర్షద్, అప్పాజీ, బొల్లా విజయ్, రాయన్న నరేంద్ర శేఖర్ రెడ్డి, రోసి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : శ్రీ అలివేలమ్మ తల్లి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్‌మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని నాలుగో విడత ఆసరా మంజూరు చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ముందుగా మహిళలతో కలిసి సిఎం వైఎస్.జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చందర్లపాడు మండలంలోని 1,562 స్వయం సహాయక సంఘాల్లోని 16,566 మంది మహిళలకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో రూ.36.88 కోట్ల లబ్ధి జరిగిందని కేవలం నాలుగో విడతలోనే రూ.9.22 కోట్లు ఆసరా డబ్బు మహిళల ఖాతాల్లో జమైందన్నారు. ఎక్కడ కులం, మతం, ప్రాంతం, వర్గం, చివరకు ఏ పార్టీ అని చూడకుండా ఓటు వేయకపోయినా పర్వాలేదు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చెప్పి మాట తప్పి మహిళలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీసుకున్న అప్పులు బ్యాంకుకు చెల్లించకపోవడంతో మహిళలు తాళిబొట్లు అమ్ముకొని బ్యాంకులకు వడ్డీతో సహా చెల్లించాలని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు అన్ని ఫ్రీ అంటూ మళ్ళీ మోసం చేయడానికి వస్తున్నారని.. మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఓటర్ల జాబితా

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: 31 జనవరి 2024 ఓటర్ జాబితా పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలో పోలింగ్ బూత్ ఇన్ చార్జ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల లిస్ట్ లను పూర్తి స్థాయిలో పరిశీలించి దొంగ ఓట్లను తొలగించేలా చూడాలని కోరారు. వైసీపీ అభ్యర్థుల్ని ఒక నియోజకవర్గం లో నుంచి ఇంకో నియోజకవర్గానికి మార్చినట్టే ఓటర్ లిస్ట్‌లో కూడా పెద్ద ఎత్తున పేర్లు మారుస్తున్నారని మండిపడ్డారు. అనంతరం ఈలప్రోలు గ్రామంలో 242, 243 పోలింగ్ బూత్ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ష్యూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. టిడిపి నాయకులు బోయినపల్లి సాంబశివరావు, జూలపల్లి గంగారావు, కర్నాటి నరేంద్ర మట్టా రాము పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో ప్రముఖులు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం కాకాని హరి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రతి ఒక్కరూ ప్రయాణంలో భాగంగా హెల్మెట్‌ను విధిగా ధరించాలని ఎల్‌బిఆర్ సిఇ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్ వాసులు పేర్కొన్నారు. స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేఫ్ డ్రైవింగ్ అండ్ సేఫ్ లైఫ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందొచ్చని తెలిపారు.

43 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 2వ, 4వ స్టేషన్ ట్రాఫిక్ పోలీసులు 43 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను సంబంధిత ఎనిమిదవ అడిషనల్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి విజయ్ కుమార్ రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు. నిత్యం ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.